మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

శనివారం , 26, సెప్టెంబర్, 2026

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

https://epaper.prajavaani.net

ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...

5 PM


## ఐలమ్మ పోరాటం
# నేటి తరానికి ఆదర్శనీయం

- **తెలంగాణ తెగువకు నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ**
- **మా హయాంలో వినూత్న పథకాలను అమలు చేశాం**





**హైదరాబాద్, సెప్టెంబర్ 26 :** చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నివాళులు అర్పించారు. తెలంగాణ ఆత్మగౌరవ ధిక్కార స్వరం.. రాష్ట్ర తెగువకు ఆమె నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. తెలంగాణ రైతాంగం, సబ్బండ కులాల అభ్యున్నతే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తేనే ఆమెకు నిజమైన నివాళి అర్పించినవాళ్లమవుతామని పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. నాటి రాచరిక పాలనలో, రాష్ట్ర రైతాంగ న్యాయమైన హక్కుల కోసం, ధిక్కార స్వరం వినిపించిన ధీర వనిత అని ప్రశంసించారు. అణచివేతకు గురవుతున్న సబ్బండ కులాల ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ అని కొనియాడారు.నాటి భూస్వాములను ఎదిరించి ధిక్కార స్ఫూర్తిని.. నాటి చట్టాల పరిధిలో న్యాయస్థానంలోనూ పోరాడి గెలిచి ప్రజాస్వామిక నిబద్ధతను ప్రదర్శించిన ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శనీయమని కేసీఆర్ ప్రశంసించారు. ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా సాగుతున్న, అస్తవ్యస్త పాలనా రాజకీయ పరిస్థితుల్లో ఆమె ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తి, ప్రదర్శించిన రాష్ట్ర తెగువ నేటి యువతకు అనుసరణీయమని పేర్కొన్నారు. శాంతియుత పంథాలో తాను ప్రారంభించిన మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఐలమ్మ అందించిన పోరాటం ఇమిడి ఉందని తెలిపారు. చాకలి ఐలమ్మ గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చాటేలా.. బీఆర్ఎస్ హయాంలో ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయాన్ని తీసుకువచ్చామని అన్నారు.ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా.. నాటి పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో, మహిళలు, శిశు సంక్షేమం, రైతాంగం, సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అనేక వినూత్న పథకాలను అమలు చేశామని కేసీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేస్తూ, కుల వృత్తులను పునరుజ్జీవింప చేసి, సబ్బండ కులాల ఆర్థిక, సామాజిక ఆత్మగౌరవాన్ని మహోన్నతంగా నిలబెట్టామని గుర్తు చేశారు. తమ హయాంలో సాధించిన ఫలితాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కేసీఆర్ ఉద్ఘాటించారు.

## పక్కాప్లాన్‌తో ప్రశాంతంగా గణపతుల
# నిమజ్జన ప్రక్రియ



**హైదరాబాద్, సెప్టెంబర్ 26:** గణనాథుల విగ్రహాల నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. నిమజ్జనం ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. మరో గంటలో నిమజ్జనం ప్రక్రియ పూర్తి అవుతోందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో సజ్జనార్ మాట్లాడారు. తెలుగు తల్లి ఫ్లైఓవర్, బషీర్‌భాగ్ ఫ్లై ఓవర్లను ఇప్పటికే సామాన్య వాహనదారుల కోసం అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు.అందువల్లే నిమజ్జన ప్రక్రియ ఆలస్యం..ఈసారి టస్కర్లు, లారీలు అక్కడక్కడా బ్రేక్ డౌన్ అయ్యాయని సీపీ సజ్జనార్ వివరించారు. గణేశ్ విగ్రహాలు మండపాల నుంచి ఆలస్యంగా బయలుదేరాయని చెప్పుకొచ్చారు. అందువల్లే నిమజ్జన ప్రక్రియ ఆలస్యం అవుతోందని అన్నారు. ప్రస్తుతం నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని చెప్పారు. మరో 150 వినాయకుల విగ్రహాలు నిమజ్జనం అవుతాయని భావిస్తున్నామని అన్నారు. బషీర్‌భాగ్ లిబర్టీ వద్ద ట్రాఫిక్ సమస్యను గుర్తించామని చెప్పారు. తమ సిబ్బంది ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారని వెల్లడించారు.గత రెండు నెలల నుంచి ఓ ప్లాన్‌తో పనిచేశాం..ఈరోజు ట్యాంక్‌బండ్ దగ్గర వెహికల్ బ్రేక్ డౌన్ అయిందని సజ్జనార్ చెప్పారు. గత రెండు నెలల నుంచి ఓ ప్లాన్‌తో పోలీసులు నిమజ్జన ప్రక్రియం కోసం పనిచేశారని అన్నారు. గణేశ్ ఉత్సవ కమిటీల ఆర్గనైజేషన్‌తో మాట్లాడి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడంతో ప్రశాంతంగా నిమజ్జనం ప్రక్రియ పూర్తి అవుతోందని అన్నారు.

## తెలంగాణలో డిగ్రీ విద్యకు గడ్డుకాలం..
# ఐదేళ్లలో 335 కాలేజీల క్లోజ్




**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రైవేటు డిగ్రీ విద్య తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. విద్యార్థుల నుంచి ఆదరణ తగ్గడం, ప్రభుత్వ ప్రోత్సాహం కొరవడటంతో ఏటా పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడుతున్నాయి. గత ఐదేళ్ల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 335 ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు తాళాలు పడటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. 2021లో 1,100గా ఉన్న మొత్తం డిగ్రీ కాలేజీల సంఖ్య, ప్రస్తుతం 783కి పడిపోయింది.తాజాగా ముగిసిన మూడు విడతల 'దోస్త్' కౌన్సెలింగ్ తర్వాత కూడా సగానికి పైగా సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది 9 జిల్లాల పరిధిలోని 56 కాలేజీల్లో మొత్తం 16,460 సీట్లు ఉండగా, ఒక్క అడ్మిషన్ కూడా నమోదు కాలేదు. నిబంధనల ప్రకారం, వరుసగా మూడేళ్లపాటు 25 శాతం సీట్లు భర్తీ కాని కాలేజీల గుర్తింపును రద్దు చేస్తారు. దీంతో ఈ విద్యా సంవత్సరంలో మరో 50కి పైగా కాలేజీలు మూతపడే ప్రమాదం ఏర్పడింది. ఒకప్పుడు నల్గొండ జిల్లాలో ప్రముఖంగా ఉన్న 4 దశాబ్దాల చరిత్ర గల నీలగిరి డిగ్రీ కాలేజీ సైతం గతేడాది మూతపడింది.ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్యాల సంఘం ఆరోపిస్తోంది. ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సులకు ఇస్తున్న ప్రాధాన్యం డిగ్రీకి ఇవ్వడం లేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద తమకు దాదాపు రూ.2,000 కోట్లు రావాల్సి ఉందని సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతోనే కాలేజీలను మూసివేయాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, గురువారం నుంచి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో, విద్యార్థులు నేరుగా కాలేజీల్లో చేరేందుకు అవకాశం కల్పించారు.

## కేంద్ర కులగణనలో
# బీసీల లెక్క చెప్పాలి

**సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 26 :** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. (శనివారం) సిద్దిపేట జిల్లాలోని వేములవాడ రోడ్డులో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతిలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కలెక్టర్ హైమావతి , సీపీ రష్మీ పెరుమాళ్ పాల్గొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి మంత్రులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీల లెక్కలను కేంద్ర ప్రభుత్వం తీస్తోందని.. బీసీల లెక్కలను ఎందుకు చెప్పట్లేదని ప్రశ్నించారు. కేంద్రం చేస్తున్న కులగణనలో బీసీల లెక్క తేలాలని డిమాండ్ చేశారు. కోర్టు కేసుల నేపథ్యంలో రిజర్వేషన్లలో జాప్యం జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.





**చాకలి ఐలమ్మ గొప్ప వ్యక్తి: మంత్రి వాకిటి శ్రీహరి**

చాకలి ఐలమ్మ గొప్ప వ్యక్తి అని మంత్రి వాకిటి శ్రీహరి కొనియాడారు. ఇసునూర్ దొరపై ఆమె పోరాటం చేశారని తెలిపారు. ఇంకా అక్కడక్కడా దొరల పాలన కనబడుతోందని మంత్రి పేర్కొన్నారు.

## దేవుళ్ల దగ్గర రాజకీయ నేతల
# పాటలు పెట్టడం సరికాదు



**జగిత్యాల, సెప్టెంబర్ 26 :** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. దేవుళ్ల దగ్గర రాజకీ య నేతల పాటలు పెట్టడమేంటని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ విష సంస్కృతినే అని ధ్వజమెత్తారు. హైదరాబాద్ సంస్కృతి జగిత్యాలకు కూడా పాకిందని తెలిపారు. వినాయకుడి దగ్గర పార్వతి, శివుడి పాటలు పెట్టాలని అన్నారు.కనీసం గణేశ్ వాహనం ఎలుక గురించి పాడిన అభ్యంతరం లేదని ఎమ్మెల్యే సంజయ్ చెప్పుకొచ్చారు. రాజకీయ నేతల పాటలు పెడితే పోలీసులు జోక్యం చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. దేవుడి పాటల విషయంలో రాజకీయాలు వద్దని చెప్పారు. 'నేను రేవంత్‌రెడ్డితో కలిసి పని చేస్తున్నా.. అంత మాత్రానా జై రేవంత్‌రెడ్డి' అని అనాల్సిన పని లేదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## పిక్సెల్స్ అయినా.. పైప్స్ అయినా..
# ప్రజల జీవనోపాధి బలోపేతమే లక్ష్యం



**అమరావతి, సెప్టెంబర్ 26:** అభివృద్ధి ఫలాలు, ప్రజల దైనందిన జీవి తాలను మెరుగు పరచడమే తన ధ్యేయమని ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం స్పందిస్తూ.. తన పాలనా ప్రయా ణం, ప్రస్తుత ప్రాధాన్యాల పై పలు అంశాలను వెల్లడించా రు. 1990లలో ఐటీ, సాంకేతిక వ్యవస్థను నెల కొల్పి కొత్త ఆర్థిక అవకాశాలను సృష్టించిన విష యాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తుచేశారు. ప్రస్తుతం దశాబ్దాలుగా వేచి చూస్తున్న టెయిల్ ఎండ్ రైతులకు సాగునీరు అందించడమే తన ప్రధాన ప్రాధాన్యమని స్పష్టం చేశారు.'పిక్సెల్స్ అయినా.. పైప్స్ అయినా' ప్రజల సమస్యలను పరిష్కరించి, వారి జీవనోపాధిని బలోపేతం చేయడమే అసలు లక్ష్యమని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి కుటుం బానికి మెరుగైన భవిష్యత్తును నిర్మించడమే అంతిమ ధ్యేయమని స్పష్టం చేశారు. తన పాలనా ప్రయాణంపై 'పిక్సెల్స్ టు పైప్స్'పేరిట కథనాన్ని ప్రచురించిన 'ది ప్రింట్', శేఖర్ గుప్తాకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలియజేస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## రేషన్ ఈకేవైసీకి అక్టోబరు
# నెలాఖరు వరకు గడువు



**పెంచికల్‌పేట్(మంచిర్యాల):** రేషన్ లబ్ధిదారులు ఈ-కేవైసీ చేసుకునేందుకు ప్రభుత్వం అక్టోబరు నెలాఖరు వరకు గడువు పొడగించింది. జిల్లాలో 20 శాతం మంది ఈకైవేసీ చేసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం మూడు నెలల బియ్యం కోటా పంపిణీ పూర్తి అయింది. రేషన్ దుకాణాలను మూసివేశారు. ఈ నేపథ్యంలో ఇంటి నుంచే మొబైల్ ద్వారా ఈ కేవైసీ పూర్తి చేసుకునేలా ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చింది. పూర్తయిందో లేదో తెలుసుకు నేందుకు వెబ్‌సైట్‌ను తీసుకొచ్చింది. లబ్ధిదారులకు కొంచెం అవగాహణ ఉంటే ఈ ప్రక్రియ సులువుగా పూర్తి చేసుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు.ముందుగా మొబైల్‌లో ప్లేస్టోర్ నుంచి మేరా ఈకేవైసీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం ఆధార్‌ఫేస్ ఆర్డి యాప్‌ను ఓపెన్‌చేసి రాష్ట్రాన్ని ఎంపిక చేసుకొని ఆధార్ నంబర్, క్యాప్చను ఎంటర్ చేయాలి. వచ్చే ఓటీపీ ద్వారా వెరిఫైచేసుకొని ఆధార్‌యాప్‌లో లబ్ధిదారుల ఫోటో వెరిఫికేషన్ పూర్తిచేస్తే ఈ- కైవేసి ప్రక్రియ పూర్తియి వస్తోంది. అర్హులకు రేషన్ బియ్యం అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రక్రియను చేపడు తున్నారు. ప్రతి సూచిస్తున్నారు.

# దొరల గడీలను గడగడలాడించిన దీరవనిత చాకలి ఐలమ్మ

**- వల్లంపట్లలో ఘనంగా జయంతి వేడుకలు**

**మద్దూరు సెప్టెంబర్ 26, ప్రజా వాణి,**
మండలంలోని వల్లంపట్ల గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి గ్రామ యువకులు,గ్రామస్థులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ..వారు మాట్లాడుతూ తెలంగాణ నేల ఉరిమిన ఉరుము... గర్జించిన సింహం... దొరల గడీలను గడగడలాడించిన దీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు.బానిస సంకెళ్లను తెంచిన అగ్నిశిఖ మన వీరవనిత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ)! నేడు ఆ పోరాట స్ఫూర్తిమూర్తి 131వ జయంతి సందర్భంగా, తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకకు మా యొక్క హృదయపూర్వక ప్రణామాలు అర్పిస్తున్నమన్నారు.చరిత్ర తిరగరాసిన వీర నారి:పౌరుషానికి నిలువెత్తు రూపం: ఐలమ్మ కేవలం ఒక మహిళ కాదు, నైజాం నిరంకుశత్వ గుండెల్లో నిద్రపోయిన విప్లవాగ్ని! “నా నేల మీద పంట నాదే... నా హక్కును కాలరాసే ధైర్యం ఏ దొరకూ లేదు” అని దొరల, రజాకార్ల తుపాకులకు ఎదురొడ్డి నిలబడిన వీరనారి.సాయుధ పోరాట మూలవిరాట్టు: పాలకుర్తి మట్టిలో ఐలమ్మ విసిరిన పోరాట విత్తనమే, అక్షరాలా కోటి రత్నాల తెలంగాణ సాయుధ పోరాటమై మహా వృక్షంలా మారింది. ఆంధ్రమహాసభ పిలుపుతో త్యాగానికి సిద్ధపడి, భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి చరిత్ర పుటల్లో చెరగని ముద్ర వేసిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,యువకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు




**బెజ్జంకి, సెప్టెంబర్ 26 (ప్రజావాణి)**
బెజ్జంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ. మురళి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఏ. దేవస్వామి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని చాకలి ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు. ఆమె ధైర్యసాహసాలు, సామాజిక సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. కార్యక్రమంలో సదానందం, సుమన్ రాజ్ కళ్యాణ్, చంద్రశేఖర్, వెంకట నాగేశ్వర్, సలారుద్దీన్, బాల భాస్కర్, ప్రవీణ్ కుమార్, కర్ణ దీప్తి, దేవమ్మ, అశోక్, చంద్రయ్య, సలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో నిరుపేదలకు అన్యాయం: సంపేట ఉపేందర్

**కోదాడ సెప్టెంబర్ 26 ( ప్రజావాణి):**
ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి ప్రాధాన్యం ఇస్తూ, అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేశారని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సంపేట ఉపేందర్ ఆరోపించారు.కోదాడ మున్సిపాలిటీలోని 35 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వార్డు సభలు నిర్వహించకుండా, కాంగ్రెస్ నాయకులు సూచించిన వారికే ఇళ్లు మంజూరు చేశారనే ఆరోపణలు వస్తున్నాయని అన్నారు.ఇళ్లు నిర్మాణం ప్రారంభం కాకముందే హడావుడిగా పట్టాల పంపిణీ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.సాధారణంగా ఇల్లు నిర్మాణం పూర్తయిన తర్వాత గృహప్రవేశం వంటి కార్యక్రమాలు జరుగుతాయని, కానీ



ఇక్కడ కనీసం పునాదులు కూడా ప్రారంభం కాకముందే పట్టాలు పంపిణీ చేయడంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. అదేవిధంగా కోదాడ నియోజకవర్గంలో నిర్వహించిన జాబ్ మేళాపై కూడా సంపేట ఉపేందర్ ప్రశ్నలు సంధించారు. జాబ్ మేళాలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయో గ్రామాల వారీగా, పేర్ల వారీగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భారీగా ప్రచారం చేసిన జాబ్ మేళా ద్వారా వాస్తవంగా ఎంతమంది యువతకు ఉద్యోగాలు వచ్చాయో ప్రభుత్వం, నిర్వాహకులు వెల్లడించాలని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు, పథకాల అమలుపై పారదర్శకత ఉండాలని, అర్హులైన ప్రతి నిరుపేదకు న్యాయం జరిగేలా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను బహిరంగంగా వెల్లడించాలని సంపేట ఉపేందర్ డిమాండ్ చేశారు.

# వల్లంపట్ల నుండి వెళ్ళే ఉప్పరోని గడ్డకు రోడ్డును బాగుచేయండి..... మహా ప్రభో

**- గుంతల రోడ్డుతో వాహన దారులకు నరకం**
**- పట్టించుకొని అధికారులు... ప్రజా ప్రతినిధులు**



**మద్దూరు సెప్టెంబర్ 26, ప్రజా వాణి,**
మండలంలోని వల్లంపట్ల నుండి ఉప్పరోని గడ్డ గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు నరకయాతన పడుతున్న పట్టించుకునే అధికారులు.. ప్రజా ప్రతినిధులు కరువయ్యారని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని ఏండ్లుగా చుట్టు ఉన్న పరిసర ప్రాంతాల ప్రజలు, వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు ఈ గుంతల రోడ్డు మీద నుంచే ప్రయాణం చేయాలి, వర్ష కాలంలో గుంతల్లో నీరు నిలిచి గుంత లోతు తెలియక ఎన్నో ప్రమాదాలు జరిగిన అధికారులు నిమ్మకునిరెత్తినట్లు అలసత్వం ఇటు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో రోడ్లపై ప్రయాణం చేసే ప్రజలకు శాపంగా మారింది. ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులు గ్రామాలను సుందరీకరించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని నేడు గద్దెనెక్కిన ప్రజా ప్రతినిధులు,పట్టించుకోవడం లేదని సమీప గ్రామాల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే అధికారులు సైతం నేల నేల ఎంచక్కా వేతనాలు తీసుకుంటూ ప్రభుత్వ ఖజానా ఖాళీ చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యల పరిష్కారం నామ మాత్రంగా విధులు నిర్వహిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. అసలే వర్ష కాలం కావడంతో ఆ రోడ్డుపై పాదచారులు సైతం ప్రయాణం చేయడం కష్టంగా ఉందని ఆరోపిస్తున్నారు. తక్షణమే రోడ్డు మర్మత్తులు చేపట్టి రోడ్డునూ బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

# మంచాలలో అడ్డదిడ్డంగా కరెంటు కోతలు







**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 26 ( ప్రజావాణి):**
అడ్డదిడ్డంగా అమలవుతున్న కరెంటు కోతలు రైతంగనే ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని. విద్యుత్ సరఫరాతో రైతులు కంటికి రెప్పలా కాపాడుతున్న వరి పైరు కళ్ల ముందే ఎండిపోవడంతో ఆవేదన ఆగ్రహంగా మారుతుంది. మంచాల గ్రామంలో
కళ్ల ముందే ఎండుతున్న పంటలు..
గ్రేటర్ లో పెరుగుతున్న వినియోగభారం.
గ్రేటర్ లో 85 మిలియన్ యూనిట్ వినియోగం. ఉమ్మడి జిల్లాలో 45 - 46 మిలియన్ల యూనిట్లు
20 లక్షల కనెక్షన్లపై అధిక వత్తిడి.
తరచూ ట్రిప్పు అవుతున్న ఫీడర్లు. వరుసగా కాలిపోతున్న విద్యుత్ మోటర్లు. రైతులపై పెరుగుతున్న మర్మతుల భారం. ఎండుతున్న పంటల్లో రోడ్లు ఎక్కుతున్న రైతులు
రోజుకు 12 గంటలకు మెరుగైన కరెంటు ఇవ్వాలని.
రైతుల ఆందోళన మంచాల మండలంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని ఆరోపిస్తూ రైతులు ఆందోళన చేపట్టారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలకు సకాలంలో సాగునీరు అందించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని, తరచూ ఏర్పడుతున్న అంతరాయాలను వెంటనే పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యల కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మంచాల గ్రామ కార్యదర్శి దూసరి సత్తయ్య, శాఖ సభ్యులు ఏర్పుల యాదయ్య, చీర కొమురయ్య, ఏర్పుల కృష్ణ, నరసింహ, ఏడుపుల బాలరాజ్, శివకుమార్, రమేష్, వర్గాల ప్రభాకర్, గడ్డం దర్శన్, జంగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు....

# పుట్టపహాడ్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు ఎం. ఆంజనేయులుకు 'జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ' పురస్కారం




**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజావాణి)**
కులకచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో విద్యాబోధనలో అంకితభావం, విద్యార్థుల ప్రగతి పట్ల నిరంతర తపన కనబరుస్తున్న పుట్టపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ ఎం. ఆంజనేయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు--2026కు ఎంపికయ్యారు. ఈ ప్రకటన పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.సమయపాలన, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం:గత నాలుగేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా 100 శాతం హాజరుతో విధులు నిర్వహిస్తూ ఆంజనేయులు తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే పాఠశాలకు చేరుకుని, పదో తరగతి విద్యార్థులతో పాటు (ఎన్ఎంఎంఎస్) పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. శాస్త్రీయ దృక్పథం, వ్యక్తిత్వ వికాసం, పాఠశాల--సమాజ అనుసంధానంలో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయం.
పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం:విద్యాబోధనకే పరిమితం కాకుండా పాఠశాల మౌలిక వసతుల కల్పనలోనూ ఆయన తనవంతు తోడ్పాటు అందించారు. తన తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల ఆవరణలో సొంత నిధులతో అసెంబ్లీ డయాస్ (వేదిక) నిర్మించి సేవాభావాన్ని చాటుకున్నారు.హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు:ఆంజనేయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మహేంద్ర బహుదూర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు మరియు తల్లిదండ్రులు ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం పుట్టపహాడ్ పాఠశాలకే కాక మొత్తం గ్రామానికే గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# కాశీబుగ్గ లోని కిడ్నీ ఆసుపత్రిలో వైద్యుల ఆలస్యంపై ఎమ్మెల్యే గౌతు శిరీష తీవ్ర ఆగ్రహం





**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కిడ్నీ ఆసుపత్రిని పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలైనా కొందరు వైద్యులు విధులకు హాజరు కాకపోవడాన్ని గమనించిన ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వైద్యుల కోసం ఆసుపత్రికి వచ్చే రోగులు, ముఖ్యంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడేవారు, వేచి ఉండాల్సిన పరిస్థితి తలెత్తకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వైద్యులు నిర్ణీత సమయానికి హాజరై రోగులకు సకాలంలో సేవలు అందించాలని ఆదేశించారు.సమయానికి విధులకు హాజరు కాని వైద్యులు ఎవరెవరో గుర్తించి, వారి హాజరు వివరాలతో కూడిన నివేదికను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య సేవల నిర్వహణపై పర్యవేక్షణను పెంచాలని, రోగులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిపై ఆధార పడే ప్రజలకు సకాలంలో వైద్యం అందించడం ప్రతి వైద్య సిబ్బంది బాధ్యత అని ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com